## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.22.04.2018.**

**మోటారు సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడే ముగ్గురు పాత నేరస్థుల అరెస్ట్**

***వారి వద్ద నుండి సుమారు రూ.4 లక్షల విలువైన ఆటో-1, మోటారు సైకిళ్ళు-14 స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు పాత నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.22.04.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ కనకదుర్గ వారధి వద్ద, చల్లపల్లి బంగళా వద్ద మరియు పి.ఎన్.బి.ఎస్ బస్టాండ్ సమీపంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా దొంగిలించిన వాహనాలతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను గమనించిన సిసిఎస్ పోలీసు వారు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు వివిధ పార్కింగ్ ప్రదేశాలలో పార్క్ చేసిన బైకులను మారుతాళాలను ఉపయోగించి బైకులు-14, ఆటో-1 దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు రూ.4 లక్షల విలువ కలిగిన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>నిందితుల వివరాలు:</u>**

**1) విశాఖపట్నం, పెందుర్తికి చెందిన మడగాల విజయకుమార్ (30) (పాత నేరస్థుడు)**

**2) తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రాపురానికి చెందిన కాశిబట్ల వెంకట కృష్ణచైతన్య (28)**

**3) విజయవాడ, సత్యన్నారాయణపురానికి చెందిన ఐలా సునీల్(28) (పాత నేరస్థుడు)**

### 1) మడగాల విజయకుమార్ (30) పాత నేరస్థుడు :

నిందితుడు గతంలో మోటారు బైక్‌ల దొంగతనం చేస్తూ పట్టుబడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చాడు. విజయవాడ వచ్చి తన పాత నేరప్రవృత్తిని వదలకుండా తిరిగి బైక్ దొంగతనాలను చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 బైకులు, ఆటో-1, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, రాజమండ్రి టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, మొత్తం-10 బైకులు, ఆటో-1 దొంగిలించడం జరిగింది.

### 2) కాశి బట్ల వెంకట కృష్ణ చైతన్య (28) :

సుమారు ఆరు నెలల క్రితం విజయవాడ వచ్చి హోటల్‌లో పనిచేస్తు చెడు వ్యసనాలకు అలవాటుపడి తను సంపాదన వ్యసనాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. ఈ క్రమంలో విజయవాడ, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, బైకులను దొంగిలించడం జరిగింది.

***(మిగతా 2వ పేజీలో ...)***

**3) ఐలా సునీల్(28) (పాత నేరస్థుడు) :**

గతంలో దొంగతనం చేస్తూ పట్టుబడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చి విజయవాడ పరిసర ప్రాంతాలలో క్యాటరింగ్ పనులు చేస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. తన సంపాదన వ్యసనాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలన ఈ క్రమంలో తన పాత నేర ప్రవృత్తి మానక మరలా విజయవాడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 బైకును దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలలో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపించడం జరిగింది. ఈ క్రమంలో సి.సి.ఎస్ పోలీసు వారు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారు విజయవాడలోని వివిధ ముఖ్యమైన కూడళ్ళవద్ద వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.22.04.18న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ కనకదుర్గ వారధి వద్ద, చల్లపల్లి బంగ్లా వద్ద, పి.ఎన్.బి.ఎస్ బస్టాండ్ సమీపంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా దొంగిలించిన వాహనాలతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి **సుమారు రూ.4 లక్షల విలువైన చోరీ సొత్తును** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**ముఖ్య గమనిక :**

పట్టణ ప్రజలందరికి విన్నపము ఏమనగా వేసవి కాలము వచ్చినందున శెలవులకు బంధువుల ఇళ్ళకు, విహార యాత్రలకు వెళ్ళుదురు కావున ఇళ్ళకు తాళాలు వేసి వెళ్ళునపుడు సదరు విషయాన్ని సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్.హెచ్.ఓ. గారికి తెలియపర్చి ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని వినియోగించుకోగలరు.

-- xx --